# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 200 సోమవారం 30 - 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## టీడీపీ శ్రేణులకు గుడ్‌న్యూస్... కష్టపడిన వారికే

# ఎమ్మెల్యే పదవి..

**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ కార్యకర్తలు, నేతలకు గుడ్ న్యూస్ చెప్పారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేస్తూ తీపి కబురు చెప్పారు. డీలిమిటేషన్ కారణంగా ఏపీ అసెంబ్లీ సీట్లు 50 వరకూ పెరిగే అవకాశం ఉందని.. టీడీపీ కోసం ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజాప్రతినిధులంటూ స్పష్టం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. కార్యకర్తలే దేవుళ్లని.. వారిని పట్టించుకోని నేతలు తనకు అక్కర్లేదని తేల్చి చెప్పారు సీఎం. టీడీపీ శ్రేణులంతా క్రమశిక్షణతో పని చేయాలని.. పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారు. కష్టపడిన వారిని గుర్తించే పని మంత్రి నారా లోకేశ్ చూసుకుంటారని సీఎం చెప్పుకొచ్చారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆదర్శంగా ఉండాలని.. వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ తెలుగుదేశం బ్రాండ్



నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి అనేది వైకుంఠపాళి కాకూడదన్నారు. అందుకు తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే.. రాష్ట్రం బలంగా ఉంటుందని అన్నారు.

2లో




## డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యం..

**చెన్నై, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తమిళనాడును తీర్చిదిద్దుతామని, యాంటీ-డ్రగ్ ప్రొటక్షన్ జోన్స్ ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు నెలవారీ ఆర్థిక సాయం అందజేస్తామని నటుడు విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం హామీ ఇచ్చింది. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విజయ్ ఆదివారంనాడిక్కడ విడుదల చేశారు. డ్రగ్స్ రహిత, ఆత్మనిర్భర్ తమిళనాడు తన విజన్ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కాలేజీల్లో యాంటీ-డ్రగ్ ప్రొటక్షన్ జోన్లు ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వ పరీక్షలన్నీ ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో నిర్వహిస్తాం. గ్యాడ్యుయేట్లకు రూ.4,000, డిప్లొమా హోల్డర్లకు రూ.2,000

2లో



## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ..

# అవాక్స్ విమానం ధ్వంసం

**ఇంటర్నెట్ డెస్క్:** ఇరాన్ మిసైల్ దాడుల్లో ఇటీవల అమెరికాకు చెందిన కీలక నిఘా విమానం ఒకటి ధ్వంసమైనట్టు వార్తలు వెలువడ్డాయి. మార్చి 27న సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఈ-3 సెంట్రీ ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (అవాక్స్) అనే నిఘా విమానం ధ్వంసమైనట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి

**ఏమిటీ అవాక్స్ విమానం?** గగనతలంలో శత్రుదేశ విమానాలు, మిసైల్స్ వంటి వాటిపై నిఘా పెట్టేందుకు ఈ విమానం ఉపయోగపడుతుంది. 1970ల్లో అమెరికా దీన్ని అభివృద్ధి చేసింది. ఈ విమానం దాదాపు 250 మైళ్ల వరకూ రాడార్ కవరేజీని ఇస్తుంది. కేవలం నిఘా విమానంగానే కాకుండా ఇది కమాండ్ కంట్రోల్ సెంటర్ కూడా పనిచేస్తుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఒక్కో విమానం ఖరీదు దాదాపు 700 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని సమాచారం. ఇరాన్ జరిపిన తాజా దాడిలో అవాక్స్‌తో పాటు పలు కేసీ-135 ఏరియల్ రీఫ్యూలింగ్ టాంకర్లు కూడా దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ విమానాల సాయంతో యుద్ధ విమానాలకు గాల్లో ఉండగానే ఇంధనాన్ని నింపుతారు.అవాక్స్ విమానం ధ్వంసం కావడంతో అమెరికా మిలిటరీ చర్యల మధ్య సమన్వయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గగనతల దాడులు చేయడం, శత్రుదేశ మిసైల్స్‌ను సమర్థవంతంగా ట్రాక్ చేయడంలో సవాళ్లు ఎదురుకావచ్చని అంటున్నారు. ఇక కొత్త అవాక్స్ విమానాన్ని సిద్ధం చేయడం కూడా అమెరికాకు కాస్త ఆలస్యమయ్యే చాన్స్ ఉందని అంటున్నారు.

# అరుదైన గుర్తింపు..



**న్యూఢిల్లీ, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో

2లో

# అమరావతి బిల్లుకు చట్టబద్ధత.

## అమిత్ షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు..

**మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చర్చించారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ సమావేశాల్లోనే పెట్టి ఆమోదించాలని వెంకయ్య కోరారు. అమరావతికి 2015లో మోదీ శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా అమిత్‌షాకు గుర్తుచేసినట్టు వెంకయ్య తెలిపారు

అమరావతి అభివృద్ధికి కేంద్రం ఆర్థిక సాయం కూడా చేసిందని, భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని హోంమంత్రి అమిత్ షా కి వెంకయ్య విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి



అమిత్ షా సానుకూలంగా స్పందించారని వెంకయ్య నాయుడు తెలిపారు. తన మంత్రిత్వ శాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, కేబినెట్‌లో పెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలిందని అమిత్ షా చెప్పినట్టు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.



## ఎల్డీఎఫ్, యూడీఎఫ్ దోపిడీ నుంచి మార్పును కోరుతున్న ప్రజలు: మోదీ

**పాలక్కాడ్, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేరళలో కాంగ్రెస్-లెఫ్ట్ పార్టీల మధ్య సంబంధాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. రెండు పార్టీలు పరస్పర ప్రత్యర్థులుగా కనిపిస్తూ, వంతులవారిగా రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నాయని విమర్శించారు.

2లో

## పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం




**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ కలెక్టర్ షణ్మోహన్‌ను ఏపీఈడీబీ సీఈవోగా బదిలీ చేసింది. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఏపీఐఐసీ ఎండీగా బదిలీ చేసింది. సాయికాంత్ వర్మను గుంటూరు జిల్లా కలెక్టర్‌గా.. అభిషిక్త్ కిశోర్‌ను విశాఖ జిల్లా కలెక్టర్‌గా..

2లో




2లో

## దద్దరిల్లిన సుక్మా అడవులు..

# ఓ మావోయిస్టు మృతి..!

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు..

జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.
అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫోటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.

# టీడీపీ శ్రేణులకు గుడ్ న్యూస్.. కష్టపడిన వారికే ఎమ్మెల్యే పదవి..

పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపంటూ ఉద్ఘాటించారు. పసుపు జెండా నిరంతరం ఎగరాలని.. ఏపీ ఎప్పుడూ గెలవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమానికి నాంది పలికింది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. మైనారిటీల కోసం కార్పొరేషన్ తీసుకొచ్చామని.. వారి జీవన ప్రమాణాలు పెంచామని చెప్పారు చంద్రబాబు. పార్టీ బలోపేతం కోసం పని చేస్తానంటూ కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. చివరిలో 'జై తెలుగుదేశం.. పార్టీ కార్యకర్తలకు జై' అంటూ ప్రసంగాన్ని ముగించారు. అనంతరం తన నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# ఎల్డీఎఫ్, యూడీఎఫ్ దోపిడీ నుంచి మార్పును కోరుతున్న ప్రజలు: మోదీ

ఎన్నికల్లో ప్రతిసారి ఎవరికి ఎవరు 'బీ' టీమ్ అనే ప్రశ్న తలెత్తుతుందని, 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్–లెఫ్ట్ కలిసి ఉన్నాయని, గతంలో కలిసే ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని గుర్తుచేశారు. తమిళనాడులో కూడా రెండు పార్టీల కూటమి ఉందన్నారు. కేరళలో మాత్రం రెండు పార్టీల మధ్య శత్రుత్వం అనేది ఒక డ్రామా మాత్రమేనని వివరించారు. ప్రజలు కేరళలో మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. పాలక్కాడ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడారు.

వికసిత కేరళం బీజేపీ హామీ

కేరళ ప్రభుత్వ రుణభారం రూ.5 లక్షల కోట్లకు పైగా ఉందని, ఈ రుణభారం రెండేళ్లలో మూడింతలైందని మోదీ తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సొమ్ము ప్రజలకే చేరుతోందని, కేరళం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని చెప్పారు. వికసిత కేరళం తమతోనే సాధ్యమని చెప్పారు. ఎల్డీఎఫ్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ధ్వంసం చేసిందని, ఉద్యోగులకు వేతనాలు ఇచ్చుకునే పరిస్థితి కూడా లేదని అన్నారు. దశాబ్దాలుగా స్వార్థపూరిత రాజకీయాల పార్టీల గుప్పిట్లో కేరళ ప్రజలు చిక్కుకున్నారని, ఒకవైపు ఎల్డీఎఫ్, మరోవైపు యూడీఎఫ్ ఉన్నాయని, ఒకటి అవినీతికి, మరొకటి మెగా అవినీతికి తార్కాణమని విమర్శించారు. కేరళలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎల్డీఎఫ్ ప్రభుత్వంలో జరిగిన అన్ని కుంభకోణాలపై దర్యాప్తు జరిపిస్తామని చెప్పారు.

యుద్ధ సంక్షోభంపై కాంగ్రెస్ తీరు ఆక్షేపణీయం

పశ్చిమాసియాలో సంక్షోభ పరిస్థితిపై మోదీ మాట్లాడుతూ, యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అయితే ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రమాదకరంగా ఉన్నాయని విమర్శించారు. యుద్ధం ప్రభావాన్ని తగ్గించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఆయా దేశాలతో నిరంతర సంప్రదింపులు సాగిస్తోందని చెప్పారు. కాగా, 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఘనంగా మట్టల ఆదివారం మహోత్సవం



**రెంటచింతల క్రైం కౌంటర్ న్యూస్ రిపోర్టర్ బాలరాజు మార్చి 29 2026** గోలిలో ఘనంగా మట్టల ఆదివార మహోత్సవము : మండలంలోని గోలి గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో సండే స్కూల్ పిల్లల చేత మట్టల ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కొమ్ము మోషే మాట్లాడుతూ ఏసుప్రభు ఈ లోకంలో జీవించినప్పుడు యెరుషలేము పట్టణంలో ప్రవేశించినప్పుడు ప్రజలందరూ ఖర్జూరపు మంటలు పట్టుకొని హోసన్న జయమంటూ జయధ్వానాలు చేశారని, మానవాళి రక్షణార్థమై ఏసుప్రభు ఈ లోకానికి వచ్చారని అన్నారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సహోదరులు, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన సుక్మా అడవులు.. ఓ మావోయిస్టు మృతి..!

ఛత్తీస్‌గఢ్: సుక్మా జిల్లా అడవులు తుపాకుల మోతతో మరోసారి దద్దరిల్లాయి. పోలంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందినట్లు సమాచారం. పోలంపల్లి అటవీ ప్రాంతంలో మావోలు ఉన్నారని భద్రతా దళాలకు సమాచారం అందింది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా దళాలు వెంటనే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో వారికి మావోలు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల నుంచి కాల్పులు మట్నదలయ్యాయి. ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతిచెందినట్లు వార్తలు వస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆపరేషన్ కగార్ చేపట్టి 2026 మార్చి నెలాఖరు నాటికి మావోలు లేకుండా చేయాలని నిర్ణయించింది. భద్రతా దళాలను రంగంలోకి దింపి వరుస ఎన్‌కౌంటర్లతో వందల మందిని హతమార్చింది. దీంతో వేల మంది తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు అడవులు వదిలి బయటకు వచ్చారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు, అగ్రనేతలు వంటి వారు ఉండడం విశేషం.
మరోవైపు మార్చి 30న లోక్ సభలో నక్సలిజం నిర్మూలనపై చరిత్రాత్మక చర్చ జరగనుంది. లోక్‌సభలో రూల్ 193 కింద స్వల్పకాలిక చర్చ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే చర్చను ప్రారంభించి నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భద్రతాపరమైన చర్యలు, ఆయా ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను సభ దృష్టికి తీసుకురానున్నారు.

# పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం

హరేంద్రప్రసాద్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా.. టి.నిశాంతిని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా.. తమిమిన్ అన్సారియాను పాఠశాల విద్య డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోనసీమ జిల్లా కలెక్టర్ బదిలీ కావడంతో, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ జిల్లా జాయింట్ కలెక్టరే.. కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తారని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.

# డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యం..

చొప్పున నెలవారీ ఆర్థిక సాయం అందిస్తాం. ఉపాధి కోరకునే యువతను ఉపాధి కల్పించే యువతగా తీర్దిదిద్దడం మా లక్ష్యం. స్థానికులకు ఉపాధి పథకం ప్రవేశపెడతాం. 75 శాతం ఉద్యోగాలు తమిళులకే కేటాయిస్తాం. క్రియేటివ్ ఎంట్రప్రెన్యూర్ స్కీమ్ అమలుచేసి క్రియేటర్ల హబ్‌గా తమిళనాడును తీర్దిదిద్దుతాం. రాష్ట్రవ్యాప్తంగా 500 క్రియేటివ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాం' అని విజయ్ వాగ్దానం చేశారు.
ఓట్ ఫర్ విజిల్ దీనికిముందు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 234 మంది అభ్యర్థుల జాబితాను విజయ్ విడుదల చేశారు. స్వయంగా పెరుంబూరు, తిరుచిరాలపల్లి ఈస్ట్ నియోజకవర్గాల్లో ఆయన పోటీ చేస్తున్నారు. ఇది విజిల్ రెవల్యూషన్ ఎలక్షన్ అని, విజిల్‌కు ఓటు వేయాలని కోరారు. డీఎంకే–టీవీకే మధ్యనే ప్రధాన పోటీ అని తెలిపారు. ఈ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే ప్రధాన కూటములుగా ఉండగా, తమిళనాడులో ప్రత్నామ్నాయ శక్తి తమదేనని టీవీకే ప్రచారం సాగిస్తోంది. 234 మంది సభ్యుల తమిళ అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఆంధ్రుల ఆరాధ్య దైవం దివంగత ఎన్టీఆర్ గంగారావు






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ఆంధ్రుల ఆరాధ్య దైవం, పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దివంగత ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్రాలకి చేసిన సేవలు మరువలేమని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు ఆదివారం అన్నారు . తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు నిండిన సందర్భంలో బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు . ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి గంగా రావు ప్రసంగించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్రాల్లో ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవం గా అన్న ఎన్టీఆర్ నిలిచారన్నారు ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రావూరిపేటలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు



**వేటపాలెం, మార్చి 29 (క్రైమ్ కౌంటర్)**: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరిపేట గ్రామంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాస్, వోలుకుల కోటయ్య, గుత్తి కుమార్, సజ్జ సుబ్బారావు, ములకల కోటి, వోలుకుల సుబ్రహ్మణ్యం, యారసు చిన్ని, వోలుకుల వెంకట సుబ్బారావు తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ స్థాపన దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# ఘనంగా తెలుగుదేశం పార్టి 44 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు,!!



**పెద్దవడుగూరు, మార్చి 29 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, మండల పరిధిలోని తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో 1982 మార్చి 29న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. పెద్దవడుగూరు, మండల కేంద్రం లోని తెలుగుదేశం పార్టి కార్యాలయం లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు,మండల కన్వీనర్ నాగేష్ రెడ్డి, ఆవులంపల్లి కేశవరెడ్డి, బాల్ రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, హరినాథ్ రెడ్డి, గంగరాజు, కొండూరు నాగేష్, రంగప్ప, లచ్చుంపల్లి లలిత, చిత్రచేడు నాగన్న, గురక మల్లికార్జునరెడ్డి, రవి శేఖర్ రెడ్డి, దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, పూనా కృష్ణారెడ్డి, కాశేపల్లి బి వెంకట్రాంరెడ్డి, రామ్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, శేషానంద రెడ్డి, ఎంచితంభ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, బోయ ఈశ్వరయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నంద్యాల జిల్లా చైర్మన్ గా సి. సుజిత్ కుమార్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫర్ రైషన్ సంస్థ నంద్యాల జిల్లా చైర్మన్ గా సంజామల మండలం ఆకు మల్ల గ్రామానికి చెందిన శ్రీరాముల సుజిత్ కుమార్ ఎంపికైనట్లు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు ఐ హెచ్ఆర్ఎఫ్ న్యూఢిల్లీ కార్యాలయం నుండి ఉత్తర్వులు చేశారని ఐ.హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతన నంద్యాల జిల్లా చైర్మన్ సుజిత్ గారు మాట్లాడుతూ మానవ హక్కుల సమస్యలపై న్యాయ సహాయం అందించడంలో తనదైన పాత్ర పోషిస్తానని మానవ హక్కుల అవగాహన కార్యక్రమాలు భారత రాజ్యాంగంలోని చట్టాల గురించి పౌరులకు అవగాహన కల్పిస్తానని బాల్యవివాహాలు కట్టే విధంగా అవగాహన కల్పిస్తానని అందరికీ న్యాయం చేకూరేలా విధులు నిర్వహిస్తానని డ్రగ్స్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ తెలిపారు ప్రతినెల అధికారికంగా అన్ని డిపార్ట్మెంట్ లతో కలిపి ప్రజల సమస్యల గురించి సివిల్ రైట్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని అధికారుల ద్వారా సివిల్ రైట్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయించి న్యాయం జరిగేలా విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# చల్లారెడ్డి పాలెం గ్రామంలో జెండా ఆవిష్కరణ,ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం





**వేటపాలెం, మార్చి 29( క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం--2 జబ్బర్ కాలనీలో 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేందర్ నాథ్, రాష్ట్ర యువ నాయకుడు మద్దులూరి అమర్నాథ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు సేవ చేయడం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో చల్లారెడ్డి పాలెం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కీర్తి పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కీర్తి వెంకటేశ్వర్లు, కొలుపుల కృష్ణ, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, సీనియర్ నాయకుడు నాసిక వీరభద్రయ్య, చీరాల యువత అధ్యక్షుడు గోగుపర్తి బాలకృష్ణ, వేటపాలెం యువత అధ్యక్షుడు నాగు, నాయకులు నాగేశ్వరావు, రామకృష్ణ, వనపర్తి చంద్రశేఖర్, చేదుల నారాయణ, బిట్టు వీర వసంతరావు, రాఘవ, మోలార్ బేగ్, గడ్డం వెంకటేశ్వర్లు, సాంబయ్య, కొమ్మల రామారావు, మదిబోన శీను, ఆవుల ప్రసాద్, పిట్టు రత్నం, పెట్టు ఏడుకొండలు, పిట్టు గోపీచంద్, పిట్టు వెంకటేశ్వర్లు, పెట్టు సురేష్, గుర్రం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడరేవులో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, సీ మౌత్ పునరుద్ధరణకు మత్స్యకారుల డిమాండ్





**చీరాల,వాడరేవు, మార్చి 29 (క్రైమ్ కౌంటర్):** వాడరేవులో ప్రభుత్వం ప్రకటించిన ఫిషింగ్ హార్బర్‌ను తక్షణమే నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం వాడరేవులో మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దాదాపు 15 సంవత్సరాలుగా హామీగానే మిగిలిపోయిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. మత్స్య సంపదను పరిరక్షించేందుకు గోడౌన్లు, ఐస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని, డీజిల్‌పై సబ్సిడీ అందించాలని తెలిపారు. అర్హులైన మత్స్యకారులకు వలలు, పడవలు, ఇంజిన్లు వంటి పరికరాలను ప్రభుత్వం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తీరప్రాంత టూరిజం అభివృద్ధిలో భాగంగా మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంప్రదాయ టూరిజాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే, సహజసిద్ధంగా ఎల్ ఆకారంలో ఉన్న సీ మౌత్‌ను పునరుద్ధరించాలని, సముద్ర తీరంపై మత్స్యకారులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతా ప్రారంభ సూచికగా వాడరేవు మార్కెట్ సెంటర్‌లో సంఘం జెండాను ఆవిష్కరించి, వాడరేవు పాకలు, పెద్దబరంప, చినబరంప, రెడ్లపాలెం మీదుగా అడివిపల్లి పాలెం వరకు జాతా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జి. యేసుబాబు, వై. బాబ్జి, ఎన్. బాబురావు, టి. కృష్ణమోహన్, మణిలాల్, పి. కొండయ్య, ఎం. వసంతరావు, జి. ప్రతాప్‌కుమార్, కే. శరత్, వాడరేవు మాజీ సర్పంచ్ ఏరిపిల్లి రమణ, గ్రామ పెద్దలు పీక్కి డేవిడ్, పీక్కి దేవుడు, దోని కనకారావు, చొక్కా కాశీరావు, గారికిన అమ్మోరయ్య, గారికిన బాబ్జి, జామి సత్యారావు, నాగరాజు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# 50వ రోజు ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** 50వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అమరావతి మండలం మునగోడు గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే.ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని 50 రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించామన్న ఎమ్మెల్యే.నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కార్యక్రమం కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. ఇదే స్ఫూర్తితో మరో రెండు నెలల్లో మిగిలిన యాభై రోజుల కార్యక్రమాన్ని పూర్తి చేసే దిశగా పని చేస్తున్నామన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ మంచినేని రాజా, ఏటుకూరి బ్రహ్మయ్య, అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, అక్కల రామిరెడ్డి, మొగల్ జాన్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవడుగూరు మండల పరిధిలోని ఘనంగా చెన్నమ్మ తిరుణాల.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు మండల పరిధిలోని రావణుడికి గ్రామంలో చెన్నమ్మ తిరుణాల ఘనంగా జరిగింది.చివరి రోజైన సోమవారం రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాలు పొంగి చారు ఏ వైపున పొందుతాయో ఆ వైపు నుంచి వర్షాలు కురుస్తాయని ప్రజలలో నమ్మకం ఉంది ఇది సాంప్రదాయబద్ధంగా వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు ఈ సందర్భంగా 6 గాండ్ల ఎద్దులతో అమ్మవారి రథాన్ని ఊరేగించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు అలాగే పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు,పోలీసులు బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మన్నా చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు



**చీరాల మార్చి 29 (క్రైమ్ కౌంటర్) :** చీరాల పట్టణం విఠల నగర్ లోని మన్నా చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి.. సండేస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పట్టణ పుర విధులు గుండా మట్టలు చేత పట్టుకొని ఏసు ప్రభుని స్తుతించారు. ఈ సందర్బంగా సంఘకాపరి పాస్టర్ జె.రాజేష్ మట్టల ఆదివారం ప్రాముఖ్యతను గురించి వివరించారు. యూదుల రాజుగా ప్రభువైన ఏసుక్రీస్తును ప్రకటించి..ప్రపంచ మానవాళికి చాటిచెప్పేలా ఊరేగించిన పవిత్రమైన రోజు మట్టల ఆదివారంగా చెబుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి యూత్ బృందం, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 44వ వార్షికోత్సవం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం ప పీసపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పీసపాడు గ్రామ పార్టీ ఆఫీస్ పై తెలుగుదేశం జెండా ఎగరవేసి ఎన్టీఆర్కు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నేలవల్లి భూపతిరావు కంచేటి నరసింహారావు సురేషు గంగాధర్ పెద్దబ్బాయి తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ 44వ వార్షికోత్సవం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండల కేంద్రంలో క్రోసూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు షేక్ మొగల్ జాన్ గారు కేక్ కట్ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి సీనియర్ కాంద్రు కాశీ గారు మన్ను శ్రీనివాసరావు ఏపూరి నాగేశ్వరరావు డాక్టర్ షేక్ షరీఫ్ దుద్దుల యోహాను షేక్ సలాం రోశయ్య మన్ను శివయ్య ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



## దివంగత ఎన్టీఆర్ కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





**: క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడికొండూరు మండలం పేరెచర్ల గ్రామం సాయికృష్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు తాడికొండ నియోజకవర్గం శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర పార్టీ గుర్తించిన వివిధ పార్టీ అనుబంధ సంఘాల్లో ఉత్తమంగా పనిచేసిన టీడీపీ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తే అధినేత ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి మండలం మునగోడులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. కార్యకర్తే అధినేత అని ఎమ్మెల్యే పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. పార్టీ స్థాపన నాటి నుండి కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులను సన్మానించి, వారితో కలిసి భోజనం చేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి మరియు అప్పటి దుర్భర రాజకీయ పరిస్థితులకు చెక్ పెట్టేందుకు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే పార్టీగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నిలిచిందన్నారు. సీల్డ్ కవర్ల ద్వారా కాకుండా ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రులు మాత్రమే తెలుగుదేశం పార్టీలో పనిచేశారని ఆయన అన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్రాన్ని మరియు పార్టీని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా, సమష్టిగా పనిచేస్తే తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని, తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మునుగోడు గ్రామ నాయకులు నార్ల శీను, మేకల వేలాద్రి, గణప కోటిరెడ్డి, చెన్నమల్లు సైదేశ్వర రావు చేసిన కృషి ఎనలేనిది. ఈ కార్యక్రమంలో వెన్న సాంబశివరెడ్డి, నూర్జహాన్, బెల్లంకొండ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రేపల్లెలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు రేపల్లె అర్బన్ :** రేపల్లెలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మరియు మంత్రి అనగాని సత్యప్రసాద్ . తెలుగుజాతి గుండెచప్పుడు, ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రేపల్లె పట్టణంలోని ఎంసీఏ కమ్యూనిటీ హాల్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో నేతలందరూ కలిసి పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండానీ ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టు పసుపు రంగే

### పెదకూరపాడు లో ఘనంగా 44వ తెదేపా ఆవిర్భావ దినోత్సవం





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** భవిష్యత్తులో ప్రతి ఎన్నిక గెలిచే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లేలా ప్రతి కార్యకర్త ప్రతిన భూనాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్యలు పిలుపునిచ్చారు.. ఆదివారం నియోజకవర్గ కేంద్రం పెద్దకూరపాడులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నమ్మే తెలుగుదేశం పార్టీ కుటుంబంలో భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. దేశ రాజకీయ యవనికపై చోటు చేసుకున్న ఒక సంచలనానికి చరిత్రకు ఎన్టీఆర్ సాక్షిభూతంగా నిలిచరని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంతా ఉక్కు సంకల్పంతో పని చేస్తారని కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలి అనే అంశంపై తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆ దిశగా ఆలోచిస్తుందని అన్నారు... సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సూది రెడ్డి నరసింహారావు, గుడిపూడి బాబు, కంచర్ల దాసు, జొన్నలగడ్డ గోపయ్య, రాచకొండ కృష్ణయ్య, షేకు కరిముల్లా ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. చిన్న తరహా పరిశ్రమల శాఖ ద్వారా పెదకూరపాడు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న గుడిపూడి చిన్నరాజును ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేకును కోసి పంచిపెట్టారు... కార్యక్రమంలో చిన్న తరహా పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుడిపూడి చినరాజు, నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జిల్లా రైతు సంఘం నాయకులు భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ అంద్ర ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు గల్లా శివ మైనారిటీ నాయకులు మిలటరీ మౌలాలి, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ అజిముల్లా, దిలీప్ మలాట్ రఫీ, కంచర్ల సుధాకర్, మార్క్ పెద్దోడు, నందిగమ రమేష్, ఉప సర్పంచ్ జాగర్లమూడి రఘు, పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చెన్నుపాటి బుల్లిబాబు, పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు ముంతాజు, మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు..

## అమెరికా రాజధాని లో తెలుగుదేశం వేడుక మాగులూరి భానుప్రకాష్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదం పునాదిగా మొదలై, ఒక అసమాన కళాకారుడు నందమూరి తారకరామారావు దృఢ చిత్తంతో,ఆపై దార్శనికుడు చంద్రబాబు నాయుడు అవిరళ కృషి, అంకితభావంతో తెలుగు రాష్ట్రాల ప్రగతికి చిహ్నంగా నిలిచిన తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్నారై తెలుగుదేశం సమన్వయకర్త మాగులూరి భాను ప్రకాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించారు. నేడు రాష్ట్ర శాసన సభలో అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తూ చేసిన తీర్మానం చరిత్రలో మైలురాయిగా మిగిలిపోతుందని, అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని, భూములిచ్చిన రైతుల త్యాగం, కోట్లాది మంది యువతభవితకు, సామానునికి పారిశ్రామిక ఉపాధి కల్పించటంతో పాటు తెలుగు వారు చరిత్ర, సంస్కృతి ఇనుమడించేవిధంగా సమున్నత వేదికగా మిగిలిపోవాలని అందరూ ఆకాంక్షించారు. అమరావతి చట్టబద్ధతను అభిమానులు హర్షిస్తూ, అభినందించారు.

## అన్నా ఎన్టీఆర్ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించి, టీడీపీ సీనియర్ కార్యకర్తలకు సన్మానించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ సేవలు మరువలేనివని, ఉమ్మడి రాష్ట్ర ప్రజలు గర్వించదగిన నిస్వార్థ రాజకీయ నాయకుడిని ఎన్టీఆర్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

సోమవారం 30 మార్చి 2026

# ప్రశిక్షణ మహా అభియాన్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీన దయ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా కందుకూరు పట్టణ మరియు గ్రామీణ మండలాల నిర్వహణలో మొదటగా కనిగిరి రోడ్డు నాంచారమ్మ కాలనీ ఒకటవ వీధిలో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బాజాపా అధ్యక్షులు సీపారెడ్డి వంశీ ధర రెడ్డి, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ బాధ్యులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించి తదుపరి భాజపా కార్యాలయంలో భరతమాత మరియు శ్యాం ప్రసాద్ ముఖర్జీ పండిట్ దీన దయ ఉపాధ్యాయ ల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి లేదు జరుగుతున్న ప్రశిక్షణ మహా అభియాన్ గురించిన ఏడు కాలాంశాలను హాజరైన భాజపా నాయకులు కార్యకర్తలకు విషదేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పు రాధాకృష్ణ గౌడ్ జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం యాదవ్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ సీనియర్ నాయకులు ఘట్టమనేని హరిబాబు జొన్నాదుల రాఘవయ్య స్టోన్ హౌస్ పేట మండల అధ్యక్షులు క్రోసూరు వెంకటసుధీర్ కందుకూరు పట్టణ, గ్రామీణ అధ్యక్షులు చుండి మురళీధర్ కనపర్తి శ్రీనివాసుల రెడ్డి జొన్నాదుల సురేష్ ఉన్నం భాస్కరరావు గుమ్మడి విష్ణు ప్రియ జగన్నాథం వైకుంఠం మన్నేపల్లి వరప్రసాదరావు మువ్వల భూషయ్య అమలనాధుని మాల్యాద్రి నాయుడు బొర్రా కోటేశ్వరరావు తుమ్మపూడి శివ మహేశ్వర రావు సోమవరపు సంతోష్ కుమార్ రెడ్డి మాటూరి రమేష్ నాయుడు శ్రీమతి రావి సరిత పసుపులేటి సుజాత కుంచాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, నూతన బస్ సర్వీసులను ఎం ఎల్ ఏ దూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు.మూడు సర్వీసులు సింగిల్ స్టాప్ ఒంగోలు ,గుడ్లూరు, భీమవం, ఉలవపాడు మీదుగా బీహెచ్ఈఎల్ సర్వీస్ , కందుకూరు నుంచి విశాఖ పట్నం ఐదు సర్వీసులను అందుబాటులో వచ్చాయనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ ప్రసాదు, ఎంఎఫ్ రాజ్య లక్ష్మీ , సిబ్బంది పాల్గొన్నారు.

# మిల్లర్ల సంఘం నాయకత్వంపై చర్చ



మార్చి 29 క్రైమ్ కౌంటర్ న్యూస్): రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్‌కు కొత్త నాయకత్వం ఎన్నిక విషయంలో నడుస్తున్న ఆధిపత్య పోరుపై టీడీపీ పెద్దల దగ్గర చర్చ జరిగింది. 'ద్వారంపూడి పెత్తనానికి చెక్' శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై ఆ పార్టీ కీలక నేతలు ఆరా తీశారు. కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీకి చెందిన ద్వారంపూడి కుటుంబమే మిల్లర్లపై పెత్తనం చెలాయిస్తూ వస్తోంది. కాకినాడ పోర్టును గుప్పిట్లో పెట్టుకుని రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు, రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు వంటి విషయాల్లో ద్వారంపూడి వర్గానికే ఎక్కువ ప్రయోజనాలు చేకూరుస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో.. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలనే ప్రతిపాదనను మిల్లర్లలోని ఒక వర్గం తెరపైకి తీసుకొచ్చింది. ద్వారంపూడి కుటుంబ ఆగడాలు నిలువరించేందుకు కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మిల్లర్‌ను అదే పదవిలో కొనసాగిస్తూ... రాష్ట్ర అధ్యక్షుడిగా చేయాలని పట్టుబడుతున్న వర్గానికి పార్టీ పరంగా మద్దతివ్వాలని టీడీపీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం.

# బస్సులను తనిఖీ చేసిన రవాణా, పోలీస్ శాఖలు

క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, కందుకూరునుంచి మీదుగా వెళ్ళు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైవే వద్ద పోలీస్ డిపార్ట్మెంట్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఆదివారం తనిఖీ చేశారు.సదరు ట్రావెల్స్ బస్సులలో ఉన్న ఫైర్ ఎక్సటీవ్సగవిషర్స్, హామర్స్, ఎగ్జిట్ విండోస్ ఎక్కడ ఉంటాయి అను విషయం బస్సులలో ఉన్న ప్రయాణికులకు తెలియజేసి ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో ఫైర్ ఎక్సటీవ్సగవిషర్స్ ఉపయోగించే విధానమును, ఎగ్జిట్ విండోలను ఓపెన్ చేయు విధానం, అవసరమైనప్పుడు హేమర్ల ద్వారా బస్సు యొక్క అద్దములను పగలగొట్టి బయటకు వచ్చు విధానమును తెలియజేసి దానితో పాటుగా సదరు ట్రావెల్స్ బస్సులలోని డ్రైవర్లు ఏదైనా మద్యం సేవించిన ఎడల సదరు విషయమును గమనించి పోలీసు వారికి 112 కాల్ ద్వారా దగ్గర లో ఉన్న పోలీస్ స్టేషన్ లో గాని సమాచారంతెలియజేయవలెనని సూచించి, ప్రయాణికులు రాత్రి సమయంలో ప్రయాణించినప్పుడు అప్రమత్తంగా ఉండవలెనని, బస్సులోని యువకులు ఒక క్రమ పద్ధతిలో డ్రైవర్ కి పక్కన కూర్చొని డ్రైవర్ సరిగా వాహనమును నడుపుతున్నాడా లేదా అన్న విషయమును గమనించవలెనని తెలిపి ఏదైనా అనుకోని ప్రమాదం ఉంటే బస్సులోని ప్రయాణికులందరినీ హెచ్చరించవలెనని తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో సర్కిల్ సిఐ అన్వర్ భాషా, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ , రూరల్ ఎస్సై బాలకృష్ణ , ఉలవపాడు ఎస్సైసుబ్బారావు , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని



సుమారు 20 ప్రైవేటు ట్రావెల్ బస్సులను తనిఖీ చేసి, వాటిల్లో ఫైర్ ఎక్సటీవ్సగవిషర్స్, హమర్స్, ఎగ్జిట్ విండోలు సరిగా ఉన్నవా లేవా అని పరిశీలించి సదరు ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి నిబంధనలను పాటించని మూడు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులకు రూ29, 5 0 0 /- జరిమానా విధించారు.

# వేసవి జాగ్రత్తలను పాటించాలి! మాచవరం -పి హెచ్ సి డాక్టర్ రాకేష్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,ఏప్రిల్ 29 నుండి మే 12 వరకు,ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు అని మాచవరం ప్రాథమిక ఆరోగ్యశాఖ కేంద్రం డాక్టర్ రాకేష్ తెలిపారు.ఎ ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే వైద్య సిబ్బంది ను సంప్రదించాలి .
గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియ జేయాలి.
పెరుగు, మజ్జిగ, బేల్ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి.
చాలా ముఖ్యమైన సమాచారం: పౌర రక్షణ విభాగం ప్రజలు మరియు నివాసితులకు క్రింది సూచనలు చేస్తోంది.
రాబోయే రోజులలో
ఉష్ణోగ్రతలు వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలను పాటించండి:
కార్లలో ఉంచకూడని వస్తువులు
గ్యాస్ పదార్థాలు
లైటర్లు
కార్బోనేటెడ్ పానీయాలు
సుగంధ ద్రవ్యాలు బ్యాటరీలు
గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి.కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండి
సాయంత్రం సమయంలోనే ఇంధనం నింపండి
ఉదయం కారులో ప్రయాణం చేయడం నివారించండి
ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి
ఇతర జాగ్రత్తలు
తేళ్లు , పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు, కాబట్టి జాగ్రత్తగా ఉండండి.ఎక్కువగా నీరు ద్రవాలు తాగండి
గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దువిద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు
అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి
ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి
బయట ఉష్ణోగ్రత 45--47శీసి ఉన్నప్పుడు, ఇంట్లో ఏసీని 24--25శీసి వద్ద ఉంచండి
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని నుంచి బయటపడవచ్చు అని చెప్పారు.

# పలువార్డులలో జెండాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కందుకూరు పట్టణంలో ఆదివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పలుచోట్ల పార్టీ జెండాలను ఆదివారం ఆవిష్కరించారు. జోహార్ ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరో విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను ఆయన కట్ చేసి నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఆయనపార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం గుండంకట్ట రోడ్డు, 60 అడుగుల రోడ్డు జంక్షన్, పడమటి బలిజపాలెం, పోలేరమ్మ అరుగు, పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్, అభ్యుదయ పారశాల, పోతురాజుమిట్ట ప్రాంతాలలో పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పూలే విగ్రహాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలనువేసి నివాళులర్పించారు. మధ్యలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి, సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక, ఇతర సభ్యులనుఅభినందించారు. ఈ కార్యక్రమాలలో పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, వార్డు అధ్యక్షులు మధిర మధు, చల్లా మహేంద్ర, సిగా శ్రీను, షేక్ నజీర్, మోసంగి ప్రసాద్, పరిటాల రామకృష్ణ, అన్ని వార్డుల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నేతలు, అనుబంధ సంఘాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# అమరావతి' చరిత్రలో నిలిచిపోతుంది

అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్): అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రానికి పంపటంపై రైతు జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి తరలివచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా చేసిన ఈ తీర్మానం చరిత్రలో నిలిచిపోతుందని వారు సీఎంతో అన్నారు. సీఎంను కలిసినవారిలో జేఏసీ నేతలు గద్దె తిరుపతిరావు, రైతులు పువ్వాడ సుధాకర్, జమ్ముల శ్యాం కిశోర్, కొమ్మినేని సత్యం, బెల్లంకొండ నరసింహారావు, స్వరాజ్యరావు, కారుమంచి నరేంద్ర ఉన్నారు. సీఎంని కలవడానికి ముందు మంత్రి లోకేశ్‌ను కూడా కలిసి ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థులు సాంస్కృతిక రాయబారులుగా ఎదగాలి:

## -శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి




**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** విద్యార్థులు పురాణ విజ్ఞానంతో పాటు హైందవ సంస్కృతికి సంబంధించిన వేదాలు ఉపనిషత్తులు భారత భాగవత రామాయణ కావ్యాలతో పాటు జ్ఞాన గీత అయిన భగవద్గీత శ్లోకాలు కూడా చక్కగా నేర్చుకోవాలని సాంస్కృతిక రాయబారులుగా ఉన్నత స్థితికి ఎదగాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు.నగరం లోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంచిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో ఆమె పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.గోవింద నామాలలోని విశేషాలను విద్యార్థులకు వివరించి చెప్పారు, పలువురు విద్యార్థులు శతక పద్యాలతో పాటు గోవింద నామాలు హనుమాన్ చాలీసాభగవద్గీత శ్లోకాలతో పాటు ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు రచించిన ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన ,. పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలపరా నీ జాతి నిండు గౌరవము అనే గేయాన్ని ఆలపించారు. కొందరు విద్యార్థులు తాము శిక్షణ పొందుతున్న ,. భరతనాట్యం కరాటే అంశాలను ప్రదర్శించారు. శ్రీ గిరి దేవస్థానంనిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు శ్రీగిరి దేవస్థానం చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షే త్రంలో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా కార్యక్రమానికి విద్యార్థుల నుండి వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చక్కటి స్పందన లభిస్తుండడం పట్ల కార్యక్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# పచ్చవ గ్రామంలో ఘనంగా నేతల విగ్రహాల

ఆవిష్కరణమంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావ



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** ,జరుగుమల్లి మండలం లోని పచ్చవ గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్, మాజీమంత్రి, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్, స్వర్గీయ తాటికొండ రాంబొట్లు నాయుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు బంధువైన రాంబొట్లు నాయుడు, చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమని, సర్పంచిగా, మండల పార్టీ అధ్యక్షుడిగా ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా, పార్టీ కోసం విధేయుడిగా పనిచేసే, ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. రాంబొట్లు నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ... తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతలందరూ భారీ కేక్ కట్ చేశారు.

# కార్మికుల హక్కులను రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది! కే.వీరారెడ్డి

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**కార్మికుల, కర్షకుల హక్కుల రక్షణకై ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి అన్నారు. పట్టణంలోని కోరారెడ్డి భవన్ లో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కె. మురళి అధ్యక్షతన ఏఐటీయూసీ నియోజకవర్గ 10 వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుర్రా వీరారెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ బలోపేతానికి ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుందని, అందులో కొన్ని విజయం సాధించిందని దాని వలన కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. పని దినాలను 8 గంటలు చేసిన ఘనత ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని దానిని కాలరాస్తూ 12 గంటల పని దినాలుగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. దానిని తిప్పి కొట్టే విధంగా కార్మికులు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 12న ఒంగోలులో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి




నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, నాయకులు నత్త రామారావు, కాకుమాని రవణమ్మ, నీలి శెట్టి నరసయ్య, జమ్మలమడుగు రవి, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, గడ్డం నాగరాజు, పులి నాగేశ్వరరావు, కంకణాల చిన్న బ్రహ్మయ్య, బిట్రా శీను, కత్తి విజయ్, ఆలూరి రమేష్, శీలం వెంకటలక్ష్మి, కే రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీఆర్‌లో ప్రతికూలతల నమోదుపై జాగ్రత్త!




**మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** న్యాయాధికారుల నిజాయితీ, సమగ్రతకు సంబంధించి రూపొందించే వార్షిక గోప్యత నివేదిక(ఏసీఆర్)లో ప్రతికూల అభిప్రాయాన్ని నమోదు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. సమాచారం సదరు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నుంచి వచ్చినప్పటికీ, దానిని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకూడదని, వివిధ మార్గాల నుంచి సమాచారం సేకరించి నిర్ణయం తీసుకోవాలని రిజిస్ట్రీకి నిర్దేశించింది. ఆరోపణలను సరిచూసుకోకుండా(క్ష?క్రచెక్) న్యాయాధికారుల నిజాయితీపై ప్రతికూల అభిప్రాయం వ్యక్తపరచడం క్షేమం కాదని పేర్కొంది. తీర్పులు నచ్చని కక్షిదారులు, అసంతృప్తితో ఉన్న సహచరులు, ఉద్యోగులు, న్యాయాధికారుల నిజాయితీపై తప్పుడు ఆరోపణలు చేసే అవకాశం ఉందనేది అంగీకరించాల్సిన వాస్తవమంది. ఏసీఆర్‌లో తనపై నమోదు చేసిన ప్రతికూల అభిప్రాయాలను తొలగించాలని పెట్టుకున్న వినతిని హైకోర్టు రివ్యూ కమిటీ తోసిపుచ్చడాన్ని సవాల్ చేస్తూ ఓ నాయాధికారి 2013లో వేసిన పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. రివ్యూ కమిటీలో ఉన్న న్యాయమూర్తి వ్యక్తిగతంగా చేసిన రహస్య విచారణల ఆధారంగా పిటిషనర్ పునఃసమీక్ష దరఖాస్తును తిరస్కరించారని పేర్కొంది. అధికారి నిజాయితీ సందేహాస్పదంగా ఉందని నిరూపించడానికి ప్రత్యక్ష సాక్ష్యాలు, కచ్చితమైన సమాచారం పొందడం కష్టమని పునఃసమీక్ష కమిటీ వ్యక్తపరిచిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామంది. కమిటీ నిర్ణయానికి భిన్నంగా అభిప్రాయాన్ని వెల్లడించలేమని పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది.

# వచ్చే పదేళ్లలో రూ.28,840 కోట్లతో అభివృద్ధి: రామ్మోహన్‌నాయుడు

### 100 ఎయిర్‌స్ట్రిప్‌లు, 200 హెలిపోర్టులు
### మేలో ఉడాన్ 2.0కి మోదీ శ్రీకారం
### 4 నెలల్లో విజయవాడ టెర్మినల్
### పౌరవిమానయాన మంత్రి వెల్లడి




**న్యూఢిల్లీ, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉడాన్ 2.0 కింద వచ్చే పదేళ్లలో రూ. 28,840 కోట్ల నిధులతో 100 ఎయిర్‌స్ట్రిప ‌లు, 200 హెలిపోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. ఈ పథకాన్ని ప్రధాని మోదీ మే నెలలో ప్రారంభిస్తారని చెప్పారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నెలాఖరులో ప్రారంభిస్తామని.. విజయవాడ కొత్త టెర్మినల్‌ను కూడా 4 నెలల్లోగా ప్రారంభిస్తామని తెలిపారు. శనివారం ఢిల్లీలోని తన నివాసంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోని ఆదిలాబాద్, నాగార్జునసాగర్ ఎయిర్‌స్ట్రిప్‌ల అభివృద్ధి, కడప, కర్నూలు విమానాశ్రయాల నుంచి సర్వీసులు ప్రారంభించే అవకాశాలున్నాయని చెప్పారు. ఏప్రిల్లో సీ ప్లేన్స్ కార్యకలపాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సీ ప్లేన్స్ కోసం లక్షద్వీప్ లో 5 ఎయిర్‌డ్రోమ్స్‌ను, ఏపీలో ప్రకాశం, శ్రీశైలం, పులికాట్ సహా 9 ఎయిర్‌డ్రోమ్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఉడాన్.1 కింద ఇప్పటివరకు రూ.5,500 కోట్లను వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌ను భరించామని.. తాజాగా 2.0 కింద రూ.10 వేల కోట్ల వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌ను భరించనున్నట్లు తెలిపారు. ఉడాన్ 1.0 కింద 93 ఎయిరుపోర్టులను అభివృద్ధి చేశామని..2.0 కింద రూ.12,159 కోట్ల వ్యయంతో ఎయిర్‌స్ట్రిప్‌లను ఆధునికీకరించనున్నట్లు చెప్పారు. తాను వచ్చాక పైలట్ల కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకున్నానని, ఇప్పటివరకు మూడు శిక్షణ సంస్థలకు అనుమతి ఇచ్చామన్నారు. విమానయాన రంగంలో గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త విమానయాన సంస్థలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులను స్వదేశానికి తీసుకొచ్చామని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ ఏడా ది చివరినాటికి అన్ని విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రీ కేఫ్‌లను ప్రారంభిస్తామని, చౌకధరల్లో ప్రయాణికులకు సేవలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 13 యాత్రీ కేఫ్‌లను ప్రారంభించామని, ఈ ఏడాదిలోగా 100 కేఫ్‌లు లక్ష్యమని చెప్పారు.

# అమరావతి అగ్గి' ఘటనలో రిమాండ్‌కు సెక్యూరిటీ గార్డు

**మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తుళ్లూరు, రాజధాని అమరావతిలో ఈ నెల 23వ తేదీ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి.. నిందితుడు సెక్యూరిటీ గార్డును పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో వెల్లడించారు. "మేఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన పైపులు, ఇతర సామగ్రికి జరిగిన అగ్నిప్రమాదానికి సెక్యూరిటీ గార్డే కారణమని కేసు దరాప్తు చేసిన సిట్ బృందం నిర్ధారించింది. తుళ్లూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన తిప్పగుడిసె రాము మేఘా ఇంజనీరింగ్ సంస్థలో ఏడాది కాలంగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. రుద్ర సెక్యూరిటీ ఏజెన్సీలో రిజిస్టర్ అయిన రాము ప్రతి రోజు స్టాక్ పాయింట్ ఫొటోలు ఏజెన్సీ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేయాలి. అగ్ని ప్రమాదం జరిగిన రోజు రాత్రి 10.20 గంటలకు అంతా బాగుందని ఒక ఫొటో రాము పంపించాడు. ఆ తర్వాత 10.35 గంటలకు వాట్సాప్‌లో రెండో ఫొటో పెట్టాడు. మొదటి ఫొటోను పోలీసులు నిశితంగా పరిశీలించారు. ఆ ఫొటోలో నారింజ రంగు కనిపించింది.



అవి మంటలుగా నిర్ధారించుకుని సెక్యూరిటీ గార్డును విచారించగా అత ను నేరం చేసిన ట్టు ఒప్పుకొన్నాడు. దీంతో నిందితుడు రాముని శనివారం ఉదయం 11 గంటలకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం." అని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. కేసును ఛేధించిన సిట్‌లోని పోలీసులకు ప్రశంసా పత్రాలను అందించారు.

# రోడ్డు ప్రమాదంలో నవోదయ ప్రిన్సిపాల్ మృతి




**మచిలీపట్నం, మార్చి 29:** రోడ్డు ప్రమాదంలో నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ మరణించారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వేలేరు గ్రామంలోని నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ యదునందన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం వేలేరు గ్రామ సమీపంలో నవోదయ ప్రిన్సిపాల్ యదునందన్ కారును టిప్పర్ లారీ ఢీకొంది. ఈ సంఘటనలో ప్రిన్సిపాల్ యదునందన్ అక్కడికక్కడే మృతి చెందారు.అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని యదునందన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం బందరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

క్రైమ్ కౌంటర్ విజయవాడ

# టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం.. సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు



**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, అభిమానులకు.. ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక మాత్రమే కాదు.. ఇది కోట్లాది మంది తెలుగు వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం. 'సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లోకి వెళ్లిన తీరు.. భారత రాజకీయాల్లో ఒక అరుదైన ఘట్టం. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపం. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ. ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ. ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకూ పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నాను' అని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనలో 44 ఏళ్లు: మంత్రి నారా లోకేశ్ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని నినదించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచింది. టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చింది. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ప్రపంచంలో తెలుగువారిని నెం.1గా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదు: లోకేశ్

**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి మాత్రం తగ్గలేదని తెలిపారు. తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..'అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలక వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీతో పాటు రాష్ట్ర ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని జగన్ చెప్పుకుంటున్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేశాం' అని అన్నారు.

ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్

ఈ కార్యక్రమంలో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ రథయాత్ర, సంక్షేమ



కార్యక్రమాలు, విధాన నిర్ణయాలు వివరిస్తూ వీడియో సాగింది. ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చిన కార్యక్రమాలతో వీడియో ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉంది. పార్టీ కోసం లోకేశ్ చేసిన కృషి, పాదయాత్రతో పాటు 2019–24 మధ్య జరిగిన హింస, దౌర్జన్యాలు వివరిస్తూ వీడియో ఉంది. చంద్రబాబు, సీనియర్ నేతలపై కేసులు, అరెస్టుల తీరును వివరిస్తూ వీడియో సాగింది. వీడియో ప్రెజెంటేషన్‌లో వైఎస్ వివేకా హత్య అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించటం జరిగింది.

# 'రాజకీయ మీడియా'తో ముప్పు

## స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా తప్పుడు ప్రచారం
## ఐజేయూ ప్లీనరీలో సీఎం చంద్రబాబు




**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పత్రికలు సమాజం కోసం పాటు పడే రోజుల నుంచి రాజకీయ పార్టీలు సొంత మీడియా ఏర్పాటు చేసుకుని సమాజానికి హాని చేసే రోజులు వచ్చాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయులు మంచిని, అభివృద్ధిని ప్రమోట్ చేస్తూ.. మారిన స్వార్థ మీడియా పోకడలకు చెక్ పెట్టాలని చెప్పారు. విజయవాడలో శనివారం జరిగిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) ప్లీనరీకి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఒకప్పుడు పత్రికలు సమాజం కోసమే వార్తలు రాసేవి. పాత్రికేయులు వృత్తి పరమైన విలువలు పాటించేవారు. రాజకీయ మనుగడ కోసం మీడియా సంస్థను ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు సమాజానికి హాని కలిగిస్తున్నారు..పాత్రికేయులు నిక్కచ్చి వార్తలతో ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవాలి' అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా అతిపెద్ద సవాలుగా మారిందని, తప్పుడు వార్తల్ని వ్యాప్తి చేయడంతో పాటు అసభ్యకరమైన కంటెంట్‌తో సమాజాన్ని కలుషితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ప్రత్యర్థుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోన్న సోషల్ మీడియా కంటెంట్ కట్టడికి ప్రొఫెషనల్ పాత్రికేయులు నడుం బిగించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం చూస్తుందని, రాష్ట్రాభివృద్ధికి ప్రోగ్రెసివ్ వార్తలతో సహకరించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని చెప్పారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలోనే పాత్రికేయుల సంక్షేమానికి బీజం పడిందన్నారు. ఐజేయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని పునరుద్ధరించాలని, కొత్త వేజ్‌బోర్డు ఏర్పాటుతోపాటు మీడియా స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు కొత్త చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి బల్విందర్ సింగ్ జమ్ము మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితి దిగజారుతోందని, దాడులు, హత్యల వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల హామీ అమలు చేయాలని, పాత్రికేయుల ప్రమాద బీమా పునరుద్ధరించాలని, పదవీ విరమణ చేసిన పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీలు కృష్ణదేవరాయలు, కేశినేని శివనాథ్, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బొండా ఉమా, విశాలాంధ్ర ఎడిటర్ ఆర్వీ రామారావు మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు.

# పోలీసులపై దాడి.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్




**హైదరాబాద్, మార్చి 29:** నగరంలోని మెహిదీపట్నంలో పోలీసులపై దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను క్యాట్ వింగ్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఆపి ప్రశ్నించగా.. వాగ్వాదానికి దిగారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ అలీ ఖాద్రి అనే ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని నిలదీశారు. అయితే, వారిని ప్రశ్నించినందుకు ఆగ్రహించిన నిందితులు ఒక్కసారిగా రెచ్చిపోయి పోలీసులపై దాడికి దిగారు. కర్రలు, రాళ్లతో కానిస్టేబుళ్లపై దాడి పాల్పడ్డారు. అయినప్పటికీ అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని, విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేయడం తీవ్రమైన నేరమని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# పార్లమెంట్‌లో వాళ్లేం చేస్తారో!

## 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాకపోయినా...
## 11 గంటల 11 నిమిషాలకు తీర్మానం: లోకేశ్



**అమరావతి, మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదం లభించే అవకాశం ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి బిల్లుపై పార్లమెంటులో వైసీపీ ఎంపీలు ఏం చేస్తారో చూడాలని ఆసక్తిగా ఉందని వ్యాఖ్యానించారు. శనివారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికి ముందు తన చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో చర్చకు 11మంది వైసీపీ ఎమ్మెల్యేలు రాకపోయినా తాము మాత్రం ముహూర్తం ప్రకారం 11గంటల 11నిమిషాలకు అమరావతి తీర్మానం ప్రవేశపెడుతున్నామని తెలిపారు. త్వరలో పాదయాత్ర ప్రారంభిస్తానని, చంద్రబాబుకు సినిమా చూపిస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఇప్పటికే ప్రజలు ఆయనకు 11 అనే బ్లాక్ బ్లస్టర్ సినిమా చూపించారని అది సరిపోలేదేమో అన్నారు. మరోసారి జగన్ తుగ్లక్ చర్యలు చూసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. గతంలో అసెంబ్లీ జరుగుతుంటే ఎంత సెక్యూరిటీ ఉండేదో.. ఇప్పుడు ఎంత ఉంటోందో గమనిస్తే కూటమి ప్రభుత్వం ఎంత పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉందో తెలుస్తుందన్నారు. ఆత్మలతో మాట్లాడే అలవాటు జగన్‌కు ఇంకా పోలేదని, ఏ రోజు ఏ ఆత్మతో మాట్లాడితే ఆ రోజు ఆ ఆత్మ చెప్పినట్లు జగన్ మాట్లాడతారని, అందుకే రాజధానిపై అన్నిసార్లు జే టర్న్‌లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. సజ్జల జ్ఞానం ఏపాటిదో అందరికీ తెలుసన్నారు. వైసీపీలో సజ్జల ఎవరు? ఆయనకున్న అధికారం ఏమిటి? ఆయన చేసే వ్యాఖ్యలకు వాళ్ల పార్టీలోనే తగిన ఆమోదం ఉందా? అని లోకేశ్ ప్రశ్నించారు.

# సీసీటీవీ కెమెరా వైర్ అనుకుని కేబుల్ వైర్ కట్ చేసింది.. అంతే.

**మార్చి 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జస్ట్ సీసీటీవీ కెమెరా వైర్ కట్ చేయబోయి.. పొరపాటున కేబుల్ వైర్ కట్ చేసింది. తన ఇంట్లో దొంగలు పడి160 గ్రాముల బంగారాన్ని దోచుకెళ్లిపోయారంటూ కట్టుకథ అల్లింది. సీసీ టీవీ కెమెరా వైర్ కట్ చేశాగా.. ఇక తాను ఎవరికి దొరకనని అనుకుంది. కానీ తన ఇంట్లో బంగారం చోరీ జరగడం.. ఆ తర్వాత జరిగిన తతంగమంతా సీసీ టీవీ కెమెరాలో రికార్డు అయింది. దీంతో పోలీసులకు చిక్కి జైలులో ప్రస్తుతం ఊచలు లెక్కిస్తోంది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ సమీపంలోని కాపవరం శివారులో ఒక ఇంట్లో ఎం. పద్మ అనే మహిళ నివసిస్తోంది. ఆమె పిల్లలు ఇద్దరు విదేశాల్లో స్థిరపడ్డారు. గురువారం (26–03–26) అర్ధరాత్రి తన ఇంట్లో దొంగలు పడి 160 గ్రాముల బంగారం దోచుకెళ్లారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.తాను నిద్రలో ఉండగా ముగ్గురు దుండగులు ముసుగులు ధరించి ఇంట్లోకి వచ్చారని.. మరో వ్యక్తి బయట కాపలాగా ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొంది. వారి అలికిడితో తాను నిద్ర లేచానని పేర్కొంది. దుండగులు తన కాళ్లు చేతులు తాళ్లతో కట్టేశారని చెప్పింది. తన ఇంట్లోని లక్షల విలువైన 160 గ్రాముల బంగారాన్ని వారు దోచుకెళ్లారని చెప్పింది. అంతేకాకుండా.. తన ఇంట్లో దొంగలు గుడ్లు వండుకొని.. అన్నం కూడా తిన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆమె ఇంటిలోని సీసీ టీవీ కెమెరాలనే కాకుండా.. ఆ పరిసరాల్లోని సీసీ టీవీ కెమెరాలను సైతం పోలీసులు జల్లెడ పట్టారు. సీసీ టీవీ కెమెరా అనుకుని కేబుల్ టీవీ వైర్ కట్ చేయడంతో.. దొంగతనం జరగలేదని పోలీసులు నిర్ధారించారు. సీసీ ఫుటేజ్ ఆధారాలతో ఫిర్యాదు చేసిన మహిళే దొంగతనం జరిగినట్లు చిత్రీకరించిందని పోలీసులు గుర్తించారు. ఆమెను నిలదీయడంతో నిజం ఒప్పుకుంది. ఆమెను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెపై గతంలో నేర చరిత్ర ఉన్నట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడయింది. దొంగతనం జరిగినట్లు నమ్మించడానికి ఉపయోగించిన పలు ఆధారాలను ఈ సందర్భంగా మీడియాకు పోలీసులు అందజేశారు. ఇన్సూరెన్స్ నగదు కోసం ఈ చోరీ జరిగిందని పద్మ విచారణలో వెల్లడించిందని పోలీసులు తెలిపారు.

# క్రైం కౌంటర్ సినిమా

సోమవారం 30 మార్చి 2026



# ఆ సినిమా పేరు వల్ల చాలా మంది చనిపోయారు..

టాలీవుడ్ ఇండస్ట్రీలో సహాయ నటుడిగా, విలన్ పాత్రలతో ఫేమస్ అయ్యారు అశోక్ కుమార్. ఆ తర్వాత నిర్మాతగా మారి పలు చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సుదీర్ఘ సినీ ప్రస్థానం, జీవిత సత్యాల గురించి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అశోక్ కుమార్ నిర్మాతగా తన ప్రయాణాన్ని వివరిస్తూ, విక్టరీ వెంకటేష్ తొలి చిత్రం 'కలియుగ పాండవులు' సమయానికే ఆయనకు అడ్వాన్స్ ఇచ్చిన మొదటి నిర్మాత తానేనని గుర్తుచేసుకున్నారు. రామానాయుడు వెంకటేష్ ను కలిసి, సెంటిమెంట్‌గా ఒక శుక్రవారం రోజున అడ్వాన్స్ అందజేశానని గుర్తు చేసుకున్నారు. అయితే, ఆ తర్వాత వెంకటేష్ వరుసగా పెద్ద బ్యానర్లలో సినిమాలు చేయడంతో, అశోక్ కుమార్ నిర్మాణంలో వచ్చిన 'రక్త తిలకం' వెంకటేష్ కెరీర్‌లో ఎనిమిదవ సినిమాగా నిలిచింది.'రక్త తిలకం' సినిమా విడుదల సమయంలో చిరంజీవి, బాలకృష్ణ, శోభన్ బాబు వంటి అగ్ర హీరోల సినిమాలు పోటీలో ఉన్నాయి. అప్పటికే వెంకటేష్ కి కొన్ని వరుస పరాజయాలు ఉండటంతో సురేష్ బాబు కొంత ఆందోళన చెందినప్పటికీ, అశోక్ కుమార్ సినిమాపై నమ్మకంతో పట్టుబట్టి విడుదల చేశారట. చివరకు 'రక్త తిలకం' ఘనవిజయం సాధించి, వెంకటేష్ కెరీర్‌ను మళ్ళీ గాడిలో పెట్టింది. కేవలం సినిమా విశేషాలే కాకుండా, లోతైన ఆధ్యాత్మిక , తాత్విక విషయాలను చర్చించారు. 'రక్త తిలకం' వంటి పేర్లు పెట్టినప్పుడు ఎదురయ్యే నెగిటివ్ ఎనర్జీ గురించి, ఆ సమయంలో జరిగిన కొన్ని ప్రమాదాల గురించి ఆయన ప్రస్తావించారు. ప్రతి అక్షరానికి ఒక శక్తి ఉంటుందని అన్నారు. రక్త తిలకం సినిమా సమయంలో ముగ్గురు చనిపోయారని.. కానీ అది సినిమాకు సంబంధం లేదని అన్నారు. కొన్ని పేర్లకు నెగిటివ్ ఎనర్జీ ఉంటుందని అన్నారు.జీవితంలో విజయం సాధించడానికి రెండు మార్గాలు ఉంటాయని ఆయన వివరించారు. ఒకటి, మనలోని ప్రతిభను మెరుగుపరుచుకుంటూ పాజిటివ్‌గా ఎదగడం; రెండోది, ఇతరులను కించపరుస్తూ లేదా తొక్కేస్తూ పైకి రావాలనుకోవడం. నెగిటివ్ మార్గంలో వెళ్తే మన పుణ్యఫలం , శక్తి క్షీణిస్తుందని, అదే పాజిటివ్ మార్గంలో వెళ్తే విశ్వశక్తి మనకు తోడవుతుందని ఆయన అన్నారు.



# ఆలివ్ ఆయిల్, నిమ్మరసం కలిపి తాగుతున్నారా?

ప్రస్తుతం సోషల్ మీడియాలో హెల్త్ టిప్స్ హవా కొనసాగుతోంది. రకరకాల 'హెల్త్ హ్యాక్స్' నెట్టింట వైరల్ అవుతుండగా, తాజాగా భారతీయులను అమితంగా ఆకర్షిస్తున్న కొత్త ట్రెండ్ 'ఆలివ్ ఆయిల్ ఒ లెమన్ జ్యూస్ షాట్'. ప్రతిరోజూ ఉదయాన్నే ఒక చిన్న గ్లాసులో కొద్దిగా ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, కొంత నిమ్మరసం కలిపి తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వెల్నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్లు చెబుతున్నారు. మరి ఈ వైరల్ డ్రింక్ నిజంగానే పనిచేస్తుందా?

ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్‌లో గుండెకు మేలు చేసే కొవ్వులు 'పాలీఫెనాల్స్' వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిని నేరుగా 'షాట్' రూపంలో తీసుకోవడం వల్ల, వేడికి గురికాకుండా ఉండటం చేత ఇందులోని పోషకాలు నేరుగా శరీరానికి అందుతాయి. ఆలివ్ ఆయిల్‌కు నిమ్మరసం తోడైతే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, సిట్రిక్ యాసిడ్ లభిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, కొన్ని రకాల కిడ్నీ రాళ్లను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

కలిగే ప్రయోజనాలు

జీర్ణక్రియ : ఉదయాన్నే ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

చర్మ సౌందర్యం : శరీరంలోని టాక్సిన్లను (విష పదార్థాలు) బయటకు పంపడం వల్ల చర్మం సహజమైన మెరుపును సంతరించుకుంటుంది.

వాపుల నివారణ- శరీరంలో అంతర్గత వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల వంటి సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది.

ఈ హెల్త్ షాట్ వినడానికి బాగున్నప్పటికీ, అందరి శరీరతత్వాలు ఒకేలా ఉండవు.



అధిక మొత్తంలో నూనె తీసుకోవడం వల్ల కొందరిలో కడుపులో అసౌకర్యం కలగవచ్చు. కాబట్టి, ఏదైనా కొత్త అలవాటును ప్రారంభించే ముందు చిన్న మొత్తంలో ప్రయత్నించడం లేదా వైద్యుడిని సంప్రదించడం మంచిది. "సింపుల్ ఇంగ్రిడియంట్స్ – అమేజింగ్ రిజల్ట్స్" అనే సూత్రం ఇక్కడ బాగా పనిచేస్తుంది. ఆలివ్ ఆయిల్ మరియు నిమ్మరసం రెండూ వంటింట్లో దొరికేవే కాబట్టి, సహజమైన పద్ధతిలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారికి ఇది ఒక మంచి ప్రత్యామ్నాయం.

# జస్ట్ 5 నిమిషాల్లో పవర్‌ఫుల్ టిఫిన్.. ఆ సమస్యలకు ఛూమంత్రం వేసినట్లే..



జస్ట్ 5 నిమిషాల్లో పవర్‌ఫుల్ టిఫిన్.. ఆ సమస్యలకు ఛూమంత్రం వేసినట్లే..

ఆరోగ్యకరమైన ఆహారంపై పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో, మల్టీగ్రెయిన్ అంబలి ఒక అద్భుతమైన ఎంపికగా నిలుస్తుంది. ఆయుర్వేద నిపుణులు చెప్పే ఈ ప్రత్యేక రెసిపీ, శరీరాన్ని బలపరిచి, పోషకాల లోపాలను దూరం చేసే శక్తినిస్తుంది. ఈ అంబలి తయారీకి రాగులు, జొన్నలు, ఫూల్ మఖానా, బాదం పప్పు వంటి నాలుగు ప్రధాన పదార్థాలను వినియోగిస్తారు. వీటితో పాటు అవసరాన్ని బట్టి ఇతర మిల్లెట్స్, ఫ్లాక్స్ సీడ్స్, సోయా లేదా గోధుమలను కూడా చేర్చుకోవచ్చు. వీటిన్నింటిలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. దీనిని రెగ్యులర్ గా తీసుకుంటే.. బలానికి బలం.. ఆరోగ్యానికి ఆరోగ్యం అంటున్నారు నిపుణులు.. అంతేకాకుండా.. ఎండాకాలం బాడీ కూల్ గా ఉండటంతోపాటు.. పలు సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు..

మల్టీగ్రెయిన్ పొడి తయారీ:

ముందుగా, 200 గ్రాముల రాగులను శుభ్రం చేసి, రెండు రోజులు ఎండబెట్టి, తడి లేకుండా చూసుకోవాలి. తర్వాత స్టవ్ ఆన్ చేసి, కడాయిలో రాగులను రెండు నుండి మూడు నిమిషాలు డ్రై రోస్ట్ చేయాలి. ఇలా చేయడం వల్ల రాగుల్లోని దుమ్ము తొలగిపోయి, తేమ లేకుండా పొడి నిల్వ ఉంటుంది. తర్వాత, ఒక కప్పు జొన్నలను మీడియం మంటపై రెండు నిమిషాలు వేయించాలి. జొన్నలు శరీరానికి శక్తినిచ్చి నీరసాన్ని తగ్గిస్తాయి. అనంతరం, ఒక కప్పు ఫూల్ మఖానాను లో ఫ్లేమ్‌లో మూడు నుండి నాలుగు నిమిషాలు వేయించాలి. ఫూల్ మఖానాలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. చివరిగా, పావు కప్పు బాదం పప్పులను కొద్దిగా వేయించి ప్లేట్‌లోకి తీసుకోవాలి. బాదం పప్పులు బలానికి, జుట్టు ఆరోగ్యానికి, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేయించిన పదార్థాలన్నీ పూర్తిగా చల్లారిన తర్వాత, మిక్సీ గిన్నెలోకి తీసుకుని మెత్తగా లేదా మీకు నచ్చినట్లుగా కాస్త బరకగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పొడిని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే నాలుగు నుండి ఐదు నెలల వరకు తాజాగా ఉంటుంది.

అంబలి తయారీ విధానం:

అంబలి తయారు చేయడానికి, ఒక గిన్నెలో 500 మి.లీ. (రెండు కప్పులు) నీటిని తీసుకుని కొద్దిగా వేడి చేయాలి. మరో గిన్నెలో మూడు లేదా నాలుగు టేబుల్ స్పూన్ల మల్టీగ్రెయిన్ పొడిని తీసుకుని, అందులో ఒక కప్పు నీటిని కలిపి ఉండలు లేకుండా బాగా కలపాలి. నీళ్లు కొంచెం వేడయ్యాక, ఈ కలిపిన పిండి మిశ్రమాన్ని వేడి నీటిలో పోసి, నిరంతరం కలుపుతూ ఉడికించాలి. పిండి అడుగు అంటకుండా, మాడిపోకుండా మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. సుమారు నాలుగు నుండి ఐదు నిమిషాలు ఉ డికిన తర్వాత అంబలి చిక్కబడి, చక్కగా ఉడికినట్లు అవుతుంది. అప్పుడు స్టవ్ ఆఫ్ చేసి, అంబలిని పక్కన ఉంచి చల్లారనివ్వాలి.

తర్వాత, అంబలిని తీసుకోవడానికి సరిపడా పెరుగును తీసుకుని, ఉండలు లేకుండా బాగా కలపాలి. పెరుగు ఇష్టపడని వారు నిమ్మరసాన్ని ఉపయోగించవచ్చు. కలిపిన పెరుగులో ఒక కప్పు నీటిని కలిపి మజ్జిగలా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత, చల్లారిన అంబలిని ఈ మజ్జిగలో వేసి, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. అంబలి చిక్కగా అనిపిస్తే మరికొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారైన అంబలిని మట్టి గిన్నెలో తీసుకుంటే పులియకుండా తాజాగా ఉంటుంది. పెద్దవారైతే సర్వ్ చేసేటప్పుడు ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి జోడించి తీసుకోవచ్చు. ఈ సూపర్ హెల్తీ అంబలి బలహీనంగా ఉన్నవారికి, పోషకాల లోపం ఉన్నవారికి ఉక్కులా బలాన్ని చేకూరుస్తుంది. అయితే.. ఉదయాన్నే టిఫిన్ బదులు ఇది తీసుకోవడం చాలా మంచిది..

# ఐపీఎల్ 2026 ఆరంభంలోనే కోహ్లీ ఊచకోత.. డేవిడ్ వార్నర్ వరల్డ్ రికార్డు బద్దలు

ఐపీఎల్ 2026 సీజన్ గ్రాండ్ ఓపెనింగ్‌లోనే కింగ్ కోహ్లీ తన రికార్డుల వేటను మొదలుపెట్టాడు. విరాట్ కోహ్లీ బ్యాట్ పడితే చాలు, ఏదో ఒక రికార్డు బద్దలవ్వాల్సిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడి, ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడుతున్న డేవిడ్ వార్నర్ పేరిట ఉన్న ఒక పవర్‌ఫుల్ రికార్డును తుడిచిపెట్టేశాడు. కేవలం వార్నర్‌నే కాదు, ఐపీఎల్‌లోని ఆరు జట్లపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి తన పవర్ ఏంటో నిరూపించుకున్నాడు.ఐపీఎల్‌లో లక్ష్య ఛేదన సమయంలో అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఇప్పటి వరకు ఆస్ట్రేలియా దిగ్గజం డేవిడ్ వార్నర్ పేరిట ఉండేది. వార్నర్ ప్రస్తుతం పాకిస్థాన్‌లో కరాచీ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వార్నర్ 79 ఇన్నింగ్స్‌ల్లో 41 సార్లు 50 ప్లస్ స్కోర్లు సాధించగా, విరాట్ కోహ్లీ తన 126వ ఇన్నింగ్స్‌లో 42వ సారి ఈ ఘనత సాధించి వార్నర్‌ను అధిగమించాడు. ఇన్నింగ్స్ పరంగా వార్నర్ వేగంగా ఉన్నా, సుదీర్ఘ కాలం పాటు అదే ఫామ్ కొనసాగిస్తూ కోహ్లీ ఇప్పుడు ఛేజింగ్ కింగ్‌గా అవతరించాడు. ఐపీఎల్ 2026 ఓపెనింగ్ మ్యాచ్‌లోనే విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో ఆరు వేర్వేరు జట్లపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి అందరికంటే టాప్‌లో కూర్చున్నాడు. ఈ లిస్టులోకి తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కూడా చేరిపోయింది. ఎస్‌ఆర్‌హెచ్‌పై 874 పరుగులు చేసిన కోహ్లీ, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ (867 పరుగులు) రికార్డును బద్దలు కొట్టాడు. దీనితో పాటు పంజాబ్ కింగ్స్, సీఎస్కే, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్‌పై కూడా కోహ్లీయే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో ఏ జట్టూ వదలకుండా పరుగులు పిండేశాడు. పంజాబ్ కింగ్స్‌పై అత్యధికంగా 1159 పరుగులు చేసిన విరాట్, చెన్నై సూపర్ కింగ్స్‌పై 1146 పరుగులు సాధించి తన పవర్‌ను చూపించాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌పై 1130 రన్స్ చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై 896 పరుగులు, గుజరాత్ టైటాన్స్‌పై 351 పరుగులు చేసి ఆ జట్ల బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇలా ఆరు జట్లకు పీడకలలా మారడం కోహ్లీకే సాధ్యమైంది.

ఐపీఎల్ 2026 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీకి కోహ్లీ ఊహించని ఊపునిచ్చాడు. ఛేజింగ్‌లో విరాట్ ఆడిన తీరు చూస్తుంటే, ఈ సీజన్ రికార్డుల సునామీకి ఇదొక శాంపిల్ మాత్రమే అని అర్థమవుతోంది. వార్నర్ వంటి దిగ్గజాల రికార్డులను చెరిపేస్తూ, వరుసగా 19వ సీజన్ ఆడుతున్న కోహ్లీలో ఏమాత్రం పరుగుల దాహం



తగ్గలేదని ఈ ఇన్నింగ్స్ నిరూపించింది. మ్యాచ్ గెలవడంతో పాటు ఇన్ని రికార్డులు ఖాతాలో వేసుకోవడం ఆర్సీబీ అభిమానులకు అసలైన పండగ లాంటి వార్త.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In